నేడే పోలింగ్

- నియోజకవర్గ పరిధిలో ఏర్పాట్లు పూర్తి
- సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఎల్బీనగర్ , మే 12: పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సాధారణ లోక్‌సభ ఎన్నికల కోసం సోమవారం పోలింగ్ జరుగనుంది. మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో సోమవారం నిర్వహించే పోలింగ్ కోసం సర్వం సన్నద్ధం చేశారు. ఎన్నికల అధికారులు సరూర్‌నగర్‌లోని ఇండోర్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ నుంచి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని తరలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లతో పాటుగా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. ఎండాకాలం కావడంతో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరే ప్రజల కోసం టెంట్లు కూడా వేయించే పనులు చేపట్టారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మొత్తం 6,04,763 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుష ఓటర్లు 3,14,101 కాగా, మహిళా ఓటర్లు 2,90,528 మంది, ఇతర ఓటర్లు 134 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 61 మంది కాగా, పీడబ్ల్యూడీ ఓటర్లు 6,765 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పదకొండు డివిజన్లలోని 243 ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 570 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం 570 మంది బూత్ లెవల్ అధికారులు , సెక్టోరియల్ అధికారులు 56 మంది, రూట్ అధికారులు 51 మంది , పోలింగ్ అధికారులు 571 మంది, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు 571 మంది, విధులు నిర్వహించనున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ పర్యవేక్షణతో పాటుగా జనరల్ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులతో పాటుగా పలువురు అధికారులు ఎన్నికల పక్రియను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లోని 71 పోలింగ్ బూత్‌లు సమస్యాత్మకంగా ఉన్నట్లుగా గుర్తించారు. ఆయా కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రత్యేక బందోబస్తు చర్యలు తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల కోసం 1428 బ్యాలెట్ యూనిట్లు, 713 కంట్రోల్ యూనిట్లు, 799 వీవీ ప్యాట్లు వినియోగిస్తున్నారు.

మలక్‌పేటలో పరిధిలో..

సైదాబాద్, మే 12 : పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు డీఆర్‌సీ సెంటర్‌లో ఎన్నికల నిర్వహణపై ఉద్యోగులకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్, నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తగిన సూచనలు చేశారు. ఆదివారం అంబర్‌పేట డీఆర్‌సీ సెంటర్‌ను సందర్శించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు ఈవీఎంలను అందజేసే పనులను పరిశీలించారు. మలక్‌పేట నియోజకవర్గంలోని 300 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. నియోజక వర్గ పరిధిలోని 300 పోలింగ్ కేంద్రాలు 122 లొకేషనల్లో 26 రూట్లు ఉండగా, సామస్మాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేకమైన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మహిళలకు, దివ్యాంగులకు, వృద్ధులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొని వచ్చి ఓటు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించటంతో పాటు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్లను అందుబాటులో పెట్టారు. నియోజకవర్గంలో మొత్తం 3,17,636 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 1,60,146 మంది, మహిళలు 1,57,475 మంది, ఇతరులు 15 మంది ఉన్నారు. అదే విధంగా ప్రత్యేకంగా 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, 1 మోడ్రన్ ప్రత్యేక పోలింగ్ కేంద్రం, 5 యువతీ యువకుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు. 5 దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మహేశ్వరంలో..

బడంగ్‌పేట: నియోజక వర్గంలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. 537 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని చేరవేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఆరుగురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. 537 పోలింగ్ కేంద్రాల్లో 3,222 మంది సిబ్బంది మరో 778 మంది అధికారులు పనిచేస్తారని ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మహేశ్వరం నియోజక వర్గంలో 5,66,741 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల అబ్జర్వర్లు, ఏపీవో, పీవో, ఓపీవోలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు పనిచేస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

డీఆర్‌సీ కేంద్రం సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో వివిధ పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఈవీఎంలు

సరూర్‌నగర్ స్టేడియంలోని ఎల్బీనగర్ డీఆర్‌సీ కేంద్రంలో సమావేశమైన సిబ్బంది

పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలిస్తున్న అధికారులు, సిబ్బంది

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని విమర్శిస్తే ఊరుకోం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్కేపురం, మే 12 : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి బేర బాలకిషన్‌ది కాదని బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్ కుమార్, ఇంటూరి అంకిరెడ్డి, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, మాజీ కౌన్సిలర్ ధర్పల్లి అశోక్ అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బేర బాలకిషన్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఆదివారం సరూర్‌నగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం మారగానే పార్టీ మారిన నీవు సబితాఇంద్రారెడ్డి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌లో నీ వల్ల ఒక్క కుటుంబానికైనా మేలు జరగలేదని, డివిజన్ ప్రజలను కడుపులో పెట్టుకొని చూసే సబితాఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదని, స్థాయి మరిచి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నీ కుటుంబం అవసరాల కోసం సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో పనిచేసి నీ ఇద్దరు బిడ్డలకు అవుట్‌సోర్సింగ్ జాబ్స్ పెట్టించుకున్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రహించిన ప్రజలు ఆమెను ఆదరించి మళ్లీ గెలిపించారని ఆ విషయాన్ని బేర గ్రహించాలన్నారు. కుల సంఘాలను అడ్డుపెట్టుకొని దందాల రాజకీయం చేసిన నీకు రాజకీయాలు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఇంకోసారి సబితాఇంద్రారెడ్డి గురించి వచ్చి రాని రాజకీయ పరిజ్ఞానంతో అవాకులు చెవాకులు పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. పోలే సుదామ, రాజు, రిషి, కొండగిరిగౌడ్, సిరిపురం రాజేశ్, ప్రత్యూశ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

బడంగ్‌పేట, మే12: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటే వేయడానికి పోయేటప్పుడు సెల్‌ఫోన్, పవర్ బ్యాంక్, హెడ్ ఫోన్స్, బ్లూటూత్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, శీతల పానీయాలు, ఇంకు పెన్నులు, అగ్గి పెట్టెలు, మారణాయుధాలు మొదలైనవి తీసుకుపోరాదన్నారు. ఓటర్ల వాహనాలు, మోటార్ సైకిళ్లు 200 మీటర్ల దూరంలో ఉంచాలన్నారు. ఎవరైనా ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి మాత్రమే పోలింగ్ కేంద్రాలకు రావాలన్నారు. వారితో పాటు ఇతరులు ఎవరు పోలింగ్ కేంద్రాలకు రాకూడదన్నారు. గన్ మెన్లు 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఓటర్ స్లిప్‌ను ముందుగా బీపీఓ దగ్గర తీసుకోవాలన్నారు. వివిధ రాజకీయ నాయకులకు సంబంధించిన గుర్తుల పేర్లను ధరించి రాకూడదన్నారు. ఓటర్లు క్యూలైన్‌లో నిలబడి శాంతి యుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు.

రాజకీయంగా దెబ్బ తీసేందుకు కుట్ర

బోడుప్పల్, మే12: వ్యక్తిగత ప్రతిష్టను దిగజారుస్తూ కొంత మంది సంఘ విద్రోహ శక్తులు తనపై అశ్లీల చిత్రాలను పోస్టు చేస్తూ రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారని బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా, ఇన్‌స్టాగామ్ వేదికగా అసభ్య, అశ్లీల చిత్రాలను తనకు పంపిస్తూ డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు పంపడానికి అకౌంట్ నంబర్‌ను సైతం పోస్టు చేశారన్నారు. ఈ నెల 9న మేడిపల్లి పోలీస్‌స్టేషన్ సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేశానని, పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. తన రాజకీయ ప్రత్యర్థులు కావాలనే సైబర్ నేరస్తుల ద్వారా ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మే 12 : అర్హులందరూ విధిగా రా జ్యాగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రంజన్ నాయుడు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..

అంబర్‌పేట: ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకోవాలని అంబర్‌పే ట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. అందరూ తమ ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని అన్నా రు. దివ్యాంగులు, ముసలి వాళ్లకు బస్తీలు, కాలనీల్లోని విద్యావంతులు, యువత సహకరించి కేంద్రం వద్దకు వచ్చేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామంలో ఓటు కీలకమని పేర్కొన్నారు.

ఆర్యవైశ్యులను ఏకతాటిపైకి తెస్తాం

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చైర్మన్ గంజి రాజమౌళి గుప్త

కవాడిగూడ, మే 12 : ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కృషి చేస్తుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లోని ఆర్య వైశ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా వారిచే ప్రమాణ స్వీ కారం చేయించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ కమిటీ సలహాదారుడు సత్తయ్య, కోశాధికారి నారాయణ, అడిషనల్ సెక్రెటరీ శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ, మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి మంజుల పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

చిక్కడపల్లి, మే12 : పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకుని చిక్కడపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిక్కడపల్లి సబ్ డివిజన్ ఏసీపీ రమేశ్ బాబు వివరించారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఎన్నికల సందర్భంగా పోలీసులకు, సిబ్బందిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఉల్లగించేవారిపై ర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చిక్కడపల్లి సీఐ ఎరుకొండ సీతయ్య, అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు శశిపాల్‌రెడ్డి, మౌనిక పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై దాడి.. ముగ్గురు అరెస్ట్

మాదన్నపేట, మే 12: అక్రమంగా బెల్ట్‌షాపు లు నిర్వహిస్తున్న ముగ్గురిని కంచన్‌బాగ్ పోలీసులు అరెస్ట్ చేసి మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మద్యం షాపులను ఎలక్షన్ అధికారులు మూసివేయడంతో కొంత మంది అక్రమంగా మందు విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో బెల్ట్‌షాపుల పై దాడులు చేసి ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మిధాని హట్స్ వద్ద కిరాణ షాపు నిర్వహిస్తున్న జ్యోతి వద్ద నుంచి రూ. 80వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోగా అదే ప్రాంతానికి చెందిన కేతావత్ జ్యోతి, నేనావత్ తిరుపతి నిర్వహిస్తున్న బెల్ట్ షాపులో రూ.30వేల విలువ గల మద్యం బాటిళ్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బడంగ్‌పేట, మే12: మహేశ్వరం నియోజక వర్గం బీఎస్పీ ఇన్‌చార్జి గుడ్ల శ్రీనివాస్ బీఎస్పీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరి కొంత మంది బీఎస్పీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఓటుతోనే ప్రజాస్వామ్యం పటిష్టం

కాచిగూడ, మే 12 : ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండాలంటే, అర్హులందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కాచిగూడ ఇన్స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పీఎస్‌లో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా ఇతర జిల్లాల నుంచి సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఓటు కోసం సొంతూళ్లకు..

- ప్రయాణికులతో కిక్కిరిసిన ఆరాంఘర్ చౌరస్తా
- బస్సుల కోసం నగరవాసుల పడిగాపులు

మైలార్‌దేవ్‌పల్లి, మే 12: ఎన్నికల నేపథ్యంలో నగరవాసులు తమ సొంతూళ్ల బాటపట్టారు. తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఊర్లకు వెళ్లేందుకు బయలుదేరారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా బస్టాప్ కిక్కిరిసిపోయింది. నగరంలో తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనేక మంది ప్రయణమయ్యారు. తమ ఓటు హక్కును తమ సొంతూళ్లల్లో వినియోగించుకునేందుకే నగరవాసులు మొగ్గు చూపారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన వారితో బస్టాండ్ కిటకిటలాడింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ అదనపు బస్సులను నడుపుతున్నది. అయినా బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి కర్నూల్, వికారాబాద్, షాద్‌నగర్, గద్వాల, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఉదయమే చేరుకోవడంతో రద్దీతో నిండిపోయింది.

ఆరాంఘర్ బస్టాప్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

ఆరాంఘర్ చౌరస్తాలో బస్సులు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా ..

తమ సొంతూళ్లకు వెళ్లేందుకు ఆరాంఘర్ చౌరస్తాకు వచ్చే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి హెల్‌లైన్ సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. అయినా ప్రయాణికుల తాకిడి ఎక్కువ ఉండడంతో ఆర్టీసీ బస్సుల సరిపోవడం లేదు. బస్సుల్లో కిక్కిరిసిపోయి ప్రయాణం సాగించారు.

ప్రైవేటు ఆపరేటర్ల దోపిడీ..

నగరం నుంచి తమ ఊళ్లకు వెళ్లేందుకు ప్రజలు అధిక సంఖ్యలో ఆరాంఘర్ చౌరస్తాకు చేరుకున్నారు. అంతేస్థాయిలో ఆర్టీసీ బస్సులు నడుపుతున్నా ప్రైవేటు దోపిడీని అరికట్టలేకపోతున్నారు. ప్రైవేటు వాహనాదారులు ప్రయాణికులను తమ ఊళ్లకు తీసుకువెళ్లేందుకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. ప్రయాణికుల నుంచి సాధారణ చార్జీలకన్నా నాలుగు, ఐదు రెట్లు ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారు. తమ సొంత ఊరికి వెళ్లేందుకు ఓటర్లు ఆసక్తి చూపుడుతుండడంతో ప్రైవేటు వాహనాదారులు వీటిని ఆసరాగా చేసుకొని తమ దోపిడీని యథేచ్ఛగా సాగిస్తున్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేసిన నాయకుడు 'నాయిని'

చిక్కడపల్లి, మే 12 : పేదల సంక్షేమానికి కృషి చేసిన మహానాయకుడు నాయిని నర్సింహారెడ్డి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం లంబాడితండా బస్తీలో మాజీమంత్రి నాయిని నర్సింహారెడ్డి జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై నాయిని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎం.ఎన్.శ్రీనివాస్ రావు, రాంరెడ్డి, చందు, నాయిని కుమారుడు నాయిని దేవేందర్‌రెడ్డి, నాయకులు రేషం మల్లేశ్, నేత శ్రీను, కల్వ గోపి, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కల్యాణ్ నాయక్, దేయదేవ్, దేవేందర్, అరుణ్,రాజేశ్ పాల్గొన్నారు.



గాంధీనగర్ క్యాంప్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

గాంధీనగర్‌లో.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పున్న సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. నాయిని చిత్రపటానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, మీడియా ఇన్‌చార్జి ప్రభాకర్, శ్రీనివాస్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, కుమార స్వామి, శ్రీకాంత్, దినేశ్ గౌడ్ పాల్గొన్నారు.

అన్నివర్గాల హక్కులు కాపాడాలి

కాచిగూడ,మే 12 : బీజేపీ నాయకులు బహిరంగ సభలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి విఘాత మని జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. ఆదివారం కాచిగూడలో మాట్లాడుతూ.. అన్నివర్గాల వారి హక్కులను కాపాడాల్సిన ప్రధాని , కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తరుచుగా ముస్లిం రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతమని పేర్కొన్నారు. నందగోపాల్, ఉదయ్ పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.155 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. And ... Disputant
Mohammad Sajid and others ... Opponents
To
NOTICE
1. Mohammad Sajid, S/o Mohammad Mahamood, aged 41 years, Occ: Business, R/o H.No.12-153/1, Ramnagar Colony, Opp: SPJ Junior College, Nagarkurnool (M&D)
2. V. Nagaraju, S/o V. Balamasaiah, aged 42 years, Occ: Business, R/o H.No.4-55/58, Harijanwada, Yedula, Nagarkurnool (M&D).
3. U. Shekar, S/o U.Balaswamy, aged 43 years, Occ: Business, R/o H.No.18-65/B, Sanjay Nagar, Nagarkurnool (M&D).
4. J. Venkatesh, S/o J. Bachanna, aged 41 years, Occ: Business, R/o H.No.24-5/1, Near Bus Depot, Nagarkurnool (M&D).
5. T. Raja, S/o T. Balaiah, aged 37 years, Occ: Business, R/o H.No.17-35, Srinagar Colony, Nagarkurnool (M&D).
6. J. Venu Gopal Reddy, S/o J.Srinivas Reddy, aged 52 years, Occ: Technical Officer Junior, O/o Executive Engineer PRLIS Division-03, Nagarkurnool (D), R/o R/o Plot: 402, Prabhanagar, Vijaya Sri Recidency, Chaitanya puri, Saroonagar, Hydrabad Dist. ..Opponents

Claim for Recovery of Rs.12,65,167/- (Rupees, Twelve Lakhs Sixty Five Thousad One Hundred Sixty Seven Olny)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415